ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
సోమవారం 20 జులై 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# మంథనిలో న్యాక్ స్కిల్ డెవలెప్ మెంట్ సెంటర్

-భవన నిర్మాణానికి

రూ.20 కోట్లు మంజూరు

- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డికి

కృతజ్ఞతలు: మంత్రి శ్రీధర్ బాబు



మంథని, జూలై 19 (ప్రజాజ్యోతి): పెద్దపల్లి జిల్లా మంథనిలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ) స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ కేంద్ర భవన నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు రవాణా, రోడ్లు, భవనాల (టీఆర్‌డబీ) శాఖ




# సూపర్ ఎల్‌నినోను ..

# మిషన్ మోడ్‌లో ఎదుర్కొందాం

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
-రైతులకు ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలపై విస్తృత అవగాహన కల్పించాలి -
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశంలో పిలుపు

పెద్దపల్లి ప్రతినిధి, జూలై 19 (ప్రజాజ్యోతి): ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపనున్న సూపర్ ఎల్‌నినో పరిస్థితులను సమిష్టిగా ఎదుర్కొని రైతులు, ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం మిషన్ మోడ్‌లో పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. వార్డు సభ్యుడి నుంచి ఎంపీ వరకు, పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ వరకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్‌లో సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, చింతకుంట విజయరమణారావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ మహేష్ దత్ ఎక్కా, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, పెద్ద

# కరీంనగర్‌లో ఘనంగా పోచమ్మ తల్లి బోనాల జాతర

## స్వయంగా బోనమెత్తిన యాదగిరి సునీల్ రావు

కరీంనగర్ కార్పొరేషన్, జులై 19(ప్రజా జ్యోతి ):- ఆషాడమాసాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలోని భగత్ నగర్, శ్రీ వెంకటేశ్వర కాలనీలో 'పోచమ్మ తల్లి బోనాల జాతర' అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. శ్రీ వెంకటేశ్వర కాలనీ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ భక్తిపూర్వక కార్యక్రమానికి , కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు స్వయంగా నెత్తిన బోనమెత్తి, పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలతో కలిసి భక్తిశ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు.ఊరేగింపు అనంతరం పోచమ్మ తల్లి దేవాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ-వేణు,శ్రీ వెంకటేశ్వర



# అల్ఫోర్స్ ఎక్సెల్ క్యాంపస్‌లో ఘనంగా “నయా దౌర్” ఫ్రెషర్స్ పార్టీ



కొత్తపల్లి, జూలై 19 (ప్రజాజ్యోతి ) స్థానిక కొత్తపల్లిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో అల్ఫోర్స్ ఎక్సెల్ (బాలుర రెసిడెన్షియల్ కళాశాల) క్యాంపస్ ఆధ్వర్యంలో “నయా దౌర్” పేరుతో ఫ్రెషర్స్ పార్టీ సాంస్కృతిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమానికి ముందు సరస్వతి మాత విగ్రహానికి పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మాట్లాడిన డాక్టర్ నరేందర్ రెడ్డి, విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కృషి చేయాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో పాఠ్యాంశాలపై పట్టు సాధించడంతో పాటు వివిధ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని, తద్వారా ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.



# తాళం వేసిన ఇంట్లో చోరీ

- 24 గంటల్లోనే కేసును ఛేదించిన టూటౌన్ పోలీసులు
- ఇద్దరు దొంగల అరెస్ట్..
బంగారం,వెండి ఆభరణాలు స్వాధీనం

కరీంనగర్ క్రైం, జూలై 19, (ప్రజాజ్యోతి): కరీంనగర్ టూటౌన్ పోలీసుల వేగవంతమైన దర్యాప్తుతో ఇంటి దొంగతనం కేసు 24 గంటల్లోనే ఛేదించారు,ఆదివారం ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి,వారి వద్ద నుంచి రూ.93 వేల విలువైన బంగారు,వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.టూటౌన్ సీఐ సృజన్ రెడ్డి

# కుంగ్-పూతో శారీరక దృఢత్వం,ఆత్మరక్షణ నైపుణ్యాలు పెంపొందుతాయి

## - గ్రాండ్ మాస్టర్ రాజమల్లు

**ధర్మారం, జూలై19(ప్రజా జ్యోతి న్యూస్):** కుంగ్-పూ నేర్చుకోవడం ద్వారా శారీరక దృఢత్వం పెరగడంతో పాటు ఆత్మరక్షణ నైపుణ్యాలు కూడా అలవడతాయని డ్రాగన్ స్వోర్డ్ కుంగ్-పూ అకాడమీ గ్రాండ్ మాస్టర్ రాజమల్లు అన్నారు.పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని వైశ్య భవన్‌లో ఆదివారం డ్రాగన్ స్వోర్డ్ కుంగ్-పూ అకాడమీ ఆధ్వర్యంలో బెల్టుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ రాజమల్లు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో తమను తాము రక్షించుకునేందుకు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ఎంతో అవసరమన్నారు. క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత పెంపొందించడంలో కుంగ్-పూ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.అనంతరం అకాడమీలో శిక్షణ పూర్తి చేసిన 40 మంది



విద్యార్థులకు వివిధ స్థాయిల బెల్టులు, ప్రతిభా సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన కుంగ్-పూ విన్యాసాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో డ్రాగన్ స్వోర్డ్ కుంగ్-పూ అకాడమీ జనరల్ సెక్రటరీ కస్తూరి ప్రవీణ్, సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ లింగంపల్లి రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపాక ప్రాథమిక పాఠశాలకు మూడు కంప్యూటర్లు మంజూరు



**ధర్మారం,జూలై19(ప్రజా జ్యోతి న్యూస్):** విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ధర్మారం మండలం పత్తిపాక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు విద్యాశాఖ మూడు కంప్యూటర్లు,వాటికి అవసరమైన ఫర్నిచర్‌ను మంజూరు చేసింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న మాట్లాడుతూ, కంప్యూటర్లు మరియు సంబంధిత సామగ్రి పాఠశాలకు చేరినట్లు తెలిపారు. మారుతున్న ఆధునిక బోధనా విధానాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. త్వరలోనే కంప్యూటర్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు కంప్యూటర్ విద్యను ప్రారంభిస్తామని వెల్లడించారు.పాఠశాలకు కంప్యూటర్లు మంజూరు కావడంపై గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి హరీష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ ఏలేటి పద్మ, ఉపాధ్యాయులు శ్రీలత, శారద, సునిల్, అరుణశ్రీ, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ప్రేమ్ సాగర్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందుబాటులోకి తీసుకువచ్చినందుకు మండల విద్యాధికారి ప్రభాకర్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ షేక్, జిల్లా విద్యాధికారిణి శారదతో పాటు రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులను దోపిడీ చేస్తున్న సీడ్ ప్రొడ్యూసర్స్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**కరీంనగర్ కలెక్టరేట్,జూలై 19 (ప్రజాజ్యోతి )** జిల్లాలో రైతులను దోపిడీ చేస్తున్న సీడ్ ప్రొడ్యూసర్స్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ఒప్పందం ప్రకారం రైతులకు బకాయిలు చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎం జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.సీడ్ ప్లాంట్లు రైతులతో చేసుకున్న ఒప్పందాలను ఉల్లంఘించి ధరలు తగ్గించడం, తూకం, తరుగు పేరుతో కోతలు విధించడం రైతులను మోసం చేయడమేనన్నారు. అధికారులు జోక్యం చేసుకుని రైతులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.అలాగే జిల్లాలో తాగు, సాగునీటి సమస్యలను పరిష్కరించాలని, డబుల్



బెడ్‌రూం ఇళ్లను అర్హులకు పంపిణీ చేయాలని, అన్ని రకాల వరి వంగడాలకు బోనస్ ఇవ్వాలని, వ్యవసాయానికి నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు చివరి వరకు గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# వర్షాలు కురవాలని జలాభిషేకం

**చొప్పదండి, జూలై 19 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం కాట్నపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో వర్షాలు కురవాలని స్వామికి నీటి అభిషేకం చేశారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని స్వామిని ప్రార్థించామని, వర్షాలు లేక రైతులు దిక్కుతో చనిస్థితిలో పడిపోయారని గౌడ సంఘం నాయకులు అన్నారు. ఆలయంలోని ఆవరణలో గౌడ కుటుంబాలు వనభోజనాలు చేయగా మహిళలు బతుకమ్మ ఆడారు.



# సింగిల్ విండో ఛైర్మన్‌గా ఆకుల రాజేందర్‌కు అవకాశం కల్పించాలి

## - మంత్రి అడ్లూరికి కాంగ్రెస్ నాయకుల వినతి



**ధర్మారం,జూలై 19(ప్రజా జ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పత్తిపాక సింగిల్ విండో (పీఏసీఎస్) ఛైర్మన్ పదవిని స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఆకుల రాజేందర్‌కు కేటాయించాలని కోరారు.గ్రామంలో పార్టీ బలోపేతానికి, రైతుల సంక్షేమానికి ఆయన చేసిన సేవలను పరిగణనలోకి తీసుకుని ఛైర్మన్ పదవి అప్పగించాలని మంత్రిని అభ్యర్థించారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారి వినతిని సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆకుల రాజేందర్,పూసల మల్లేశం,ఎదుల్ల అంజయ్య, మెన్నేని వెంకటేశ్వర్ రావు, బద్దం ఎల్లారెడ్డి,మాందాల హరీష్,ఎదుల్ల లక్ష్మిరాజం, రేషవేణి స్వామి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడకాంగ్రెస్,పట్టణఅధ్యక్షులుగాని యామకపత్రం తీచుకొన్న తుమ్.మధు



**వేములవాడ,జూలై,19:ప్రజాజ్యోతి.** వేములవాడసీనియర్,కాంగ్రెస్,నాయ కుడు,వేములవాడమునిసిపల్14,వార్డ్ కౌన్సిలర్,తూ ము.మధుఆదివారంరో జునరాజన్నసిరిసిల్లజిలా ్లకాంగ్రెస్పా ర్టీ అధ్యక్షులు,సంగీతం.శ్రీనివాస్,జిల్లాగ్రంథాలయ,సంస్థచైర్మన్,నాగు ల.సత్యనారాయణగౌడ్,చేతులమీదుగాతూము.మధువేములవాడప ట్టణకాంగ్రెస్పార్టీఅధ్యక్షులుగానియామకపత్రాన్నిఅందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఈ బాధ్యతను తనకు అప్పగించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ )అధ్యక్షులు మహేష్, కుమార్,గౌడ్,ఎ ేములవాడశాసనస ్భ్యులుఎమ్మె ల్యేప్రభుత్వవిప్ ఆది.శ్రీనివాస్,జిల్లాకాంగ్రెస్పార్టీఅధ్యక్షులుసంగీతం.శ్రీనివాస్,పట్ట ణకాంగ్రెస్,సీనియర్నాయకులకు,కాంగ్రెస్కార్యకర్తలకుతూము.మధ ుహృదయపూర్వకకృతజ్ఞతలుతెలిపారుతనపైఉంచిననమ్మకాన్నినిల బెట్టుకుంటూ పార్టీ బలోపేతానికి, ప్రజా సేవకు మరియు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల ప్ర చారానికినిరంతరంఅంకితభావం తోపనిచేస్తానని ఈసందర్భంగాపేర్కొన్నారు.



## బోనాల జాతర లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్



కరీంనగర్ కలెక్టరేట్, జులై 19( ప్రజాజ్యోతి ) కట్టరాంపూర్‌లోని లేక్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఎల్ఎండీ జలవిహార్ స్విమ్మ ర్స అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కట్టమైసమ్మ బోనాల జాతర భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది.ఎల్లమ్మ ఆలయం నుంచి శివసత్తుల పూనకాలతో, డప్పు చప్పుళ్ల నడుమ భక్తులు భారీ ర్యాలీగా కట్టమైసమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యే క పూజలు నిర్వహించారు. ఈ ఏడాది గత సంవత్సరాల కంటే మరింత వైభవంగా బోనాల జాతరను నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న బోనం ఎత్తుకొని జలవిహార్ స్విమ్మర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ కార్పొరేటర్ నర్మదా నర్సన్న గారు తో పాటు జలవిహార్ సిమ్మర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాశం రాజిరెడ్డి మరియు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కలర్ సత్తన్న, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ గంగ తిరుపతి పటేల్ మరియు పలు ప్రతినిధులు పాల్గొన్నారు

## జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా జువ్వాడి అమరేందర్ రావు



కరీంనగర్ టౌన్,జూలై 19 (ప్రజాజ్యోతి )కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా జువ్వాడి అమరేందర్ రావును నియమి ంచారు. ఈ మేరకు చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు డాక్టర్ మెడిపల్లి సత్యం నియామక పత్రాన్ని అం ద జే శా రు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాల ని, ప్రజా సమస్యలపై పోరాడడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.జువ్వాడి అమరేందర్ రావు మాట్లాడుతూ, పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. అధిష్టానం, డీసీసీ అధ్యక్షుల ఆదేశాల మేరకు పార్టీ బలోపేతం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానని, గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నాం ు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరిశెట్టి సంపత్, వెల్మ కృష్ణారెడ్డి, రాజా నరసింహారావు, కోల ప్రభాకర్, కర్ర కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ మోసపూరిత విధానాలపై యువతరం పోరాడాలి

**-ఢిల్లీలో సోన్ వాంగ్ చుక్ దీక్ష భగ్నం ను ఖండిస్తూ జూలై 20 న సీపీఎం నిరసనలు**

**-బీజేపీ మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదకరం**

**-సిపిఎం శిక్షణా తరగతులలో సిపిఎం కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు**




కొనరావుపేట, జూలై .19(ప్రజాజ్యోతి) 2014లో అధికారంలోకి వచ్చేముందు ఏట రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి రెండు లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా కోట్లాది మంది నిరుద్యోగ యువతరం జీవితాలతో మోడీ ప్రభుత్వం చెలగాట మాడుతుందని దేశ ప్రజలను మోసగించిన మోడీ మోసపూరిత విధానాలపై యువతరం పోరాడాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు ఆదివారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో సిపిఎం మూడు రోజుల రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సిపిఎం శాఖలు ఫ్రాక్షన్ కమిటీలు పార్టీ నిర్మాణం పని పద్ధతులు అనే అంశంపై అనే అంశంపై ఆయన క్లాస్ బోధించారు.ఈ తరగతులకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జవ్వాజి విమల ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా హాజరైనసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ.. ప్రపంచంలో తూర్పు యూరప్ దేశాలన్నీ ఎరుపెక్కి అమెరికా సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించాయని గుర్తు చేశారు. అమెరికాకు అతి సమీపంలో ఉన్న క్యూభా అనే చిన్న దేశం అమెరికా ఆంక్షలకు ఏ మాత్రం తలొగ్గకుండా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సమరశీలంగా పోరాడుతుందన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం భారతదేశం లాంటి వెనుకబడిన దేశాలపై ఆంక్షలు విధిస్తూ ఆర్థిక పెత్తనానికి ఒడిగడుతుందన్నారు. ఇజ్రాయిల్ తో కలిసి ఇరాన్ పై యుద్ధం చేసిన అమెరికా చివరికి తనంతట తానుగా వెనక్కి తగ్గాల్సి వచ్చింద న్నారు. పెట్టుబడిదారీ వర్గాలు కార్మికుల శ్రమను దోచుకొని మరింత సంపద పోగు చేసుకుంటున్నాయని విమర్శించారు. దేశంలో 200 మంది శతకోటీశ్వరులు దేశ సంపదలో 50 శాతం వాటా కలిగి ఉన్నారని చెప్పారు. 80 కోట్ల మంది నేటికీ పేదరికంలో మగ్గుతున్నారని చెప్పారు. బిజెపి ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తూ దేశంలో అదాని అంబానీ లాంటి వాళ్లకు దేశ సంపదను కట్టబెడుతున్నారని విమర్శించారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా నికరంగా పోరాడే ఏకైక శక్తిగా ఎర్రజెండా ముందుకు నిలుస్తుందన్నారు. ఇటీవల ఎన్నికలలో కొన్ని ఎదురుదెబ్బలు తగిలినప్పటికీ భవిష్యత్తులో మరింత వేగంగా అభివృద్ధి చెందుతామని చెప్పారు.22లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ పై మోడీ ప్రభుత్వం కారణమైందన్నారు. నీట్ పేపర్ లీక్ కు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని చేయాలని సొన్ వాంగ్ చుక్ 20రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన మోడీ సర్కార్ మొండిగా వ్యవహరిస్తోందన్నారు. సర్ పేరుతో కోట్లాది మంది పేదల ఓట్లను తొలగించే కుట్ర చేస్తుందన్నారు. డిలీమీ టేషన్ పేరుతో మహిళా బిల్ ను లింక్ చేస్తూ మహిళలను మోసం చేసిందన్నారు. జిల్లాలో ఫొటోస్ భూముల సమస్యలతో పాటు డబల్ బెడ్ రూమ్ ల కోసం ఇండ్ల స్థలాల పోరాటం చేసిందన్నారు. వివిధ రకాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం రాజీలేని పోరాటాలు నిర్మిస్తుందన్నారు. భవిష్యత్తులో సిపిఎం నిర్మించబోయే ఉద్యమాలలో ప్రజలు ప్రత్యక్షంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో 20 రోజులపాటు సోన్ వాంగ్ చుక్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను భగ్నం చేయడానికి సిపిఎం ఖండిస్తూ జూలై 20న దేశవ్యాప్త నిరసనలకు సిపిఎం పిలుపునిచ్చిందన్నారు. ఈ పిలుపులో యువతరం పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ తరగతులలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ జిల్లా రాజకీయపరిస్థితులు కర్తవ్యాలు అనే అంశంపై క్లాసు బోధించారు.ఈ శిక్షణా తరగతులలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, ఎర్రవెల్లి నాగరాజు, కోడం రమణ, జిల్లా కమిటీ సభ్యులు గురిజాల శ్రీధర్, గణేష్, మల్లారపు ప్రశాంత్, పార్టీ నాయకులు ఎలికేటి రాజశేఖర్, గీస బిక్షపతి, శ్రీరామ్ సదానందం, సురేష్ సిరిమల సత్యం, ఆడెపు రజిత, రామంచ అశోక్, కమలాకర్, నక్క దేవదాస్, గిరిబాబు, కనకయ్య, కూచన శంకర్, మల్లయ్య, రవి, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆషాడ మాస ఉత్సవాలు



మంథని, జూలై 19 (ప్రజాజ్యోతి): మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఆషాడ మాస ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఆషాడ మాస ఉత్సవాలను పురస్కరించుకొని లోక కళ్యాణార్థం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు శ్రీ లలితా సహస్ర పారాయణం నిర్వహించారు. మంథని పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు రేపాల ఉమాదేవి, మానవసేవ మాధవసేవ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మేడ గోని రాజమౌళి గౌడ్, సంయుక్త ఆధ్వర్యంలో మంథని గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మాచిడి వీర శంకర్ గౌడ్, పాలకవర్గ సభ్యులు, గౌడ సంఘం పెద్దల సహకారంతో ఈ దైవ కార్యక్రమం నిర్వహించారు. గౌడ సంఘం, మాచిడి మంజుల నరేష్ గౌడ్ దంపతులు, మారగోని సంధ్య శంకర్ గౌడ్ దంపతులు ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

# జర్నలిస్టులహక్కులసాధనకు సభ్యత్వమే బలం

## – సిరిసిల్ల నియోజకవర్గంలో టీయూడబ్ల్యూజే హెచ్-143 సభ్యత్వనమోదుకార్యక్రమం
## – అక్రిడిటేషన్, బస్‌పాస్, ఇళ్ల స్థలాల కోసం ఉద్యమానికి ప్రణాళికలు: జిల్లాఅధ్యక్షులు లాయక్ పాషా



**వేములవాడ,జులై,19:ప్రజాజ్యోతి.** రాజన్న సిరిసిల్ల జిల్లాలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) సభ్యత్వ నమోదు కార్యక్రమం ఊపందుకుంది. రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నాయకత్వంలో కొనసాగుతున్న సంఘం సభ్యత్వ విస్తరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా ఆధ్వర్యంలో ఆదివారం సిరిసిల్ల నియోజకవర్గంలోని తంగళ్లపల్లి, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మండలాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సభ్యత్వం పొందిన జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు రసీదులు అందజేశారు. ఈ సందర్భంగా లాయక్ పాషా మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రత, హక్కుల పరిరక్షణ కోసం టీయూడబ్ల్యూజే హెచ్-143 నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో బలమైన సంఘటిత శక్తి అవసరమని, సభ్యత్వ నమోదు ద్వారా సంఘం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరు, ఆర్టీసీ బస్‌పాస్ సౌకర్యం, ఇళ్ల స్థలాల కేటాయింపు వంటి కీలక అంశాలపై ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసే విధంగా ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కేవలం డిమాండ్లు చేయడం మాత్రమే కాకుండా, ప్రభుత్వంతో చర్చలు, అవసరమైతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సంఘం సిద్ధంగా ఉందని చెప్పారు. అక్రిడిటేషన్, బస్‌పాస్, ఇళ్ల స్థలాలు వంటి అంశాలు చాలా కాలంగా జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లుగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల ప్రవీణ్ కుమార్, క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ సయ్యద్ రసూల్, జిల్లా కమిటీ సభ్యుడు కమటాల విజయ్, వేములవాడ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, తంగళ్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా సంయుక్త కార్యదర్శి బాబ్జీ, సీనియర్ పాత్రికేయులు బుగ్గ కృష్ణమూర్తి, ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ బాధ్యులు బాలరాజు, ముస్తాబాద్ బాధ్యులు లక్ష్మీనారాయణతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ



## – 24 గంటల్లోనే కేసును ఛేదించిన టూటౌన్ పోలీసులు
## – ఇద్దరు దొంగల అరెస్ట్..
## బంగారం,వెండి ఆభరణాలు స్వాధీనం

**కరీంనగర్ క్రైం, జులై 19, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ టూటౌన్ పోలీసుల వేగవంతమైన దర్యాప్తుతో ఇంటి దొంగతనం కేసు 24 గంటల్లోనే ఛేదించారు,ఆదివారం ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి,వారి వద్ద నుంచి రూ.93 వేల విలువైన బంగారు,వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. టూటౌన్ సిఐ సృజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. విద్యానగర్ కి చెందిన లక్ష్మీ అనే మహిళా ఈ నెల 18న మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి బంగారం,వెండి ఆభరణాలను అపహరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు,గూఢచారి సమాచారంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు 19వ తేదీన కరీంనగర్ రైల్వే స్టేషన్ సమీపంలో ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు. అరెస్ట్ అయిన నిందితులు పి. ముకుంద్ మానిక్ (28), జాజిరిగొండ మల్లేశ్ (30) ఇద్దరూ జమ్మికుంట మండలం చాకుంట గ్రామానికి చెందినవారిగా తెలిపారు. నిందితుల వద్ద నుంచి 25 గ్రాముల బంగారు ఆభరణాలు,30 గ్రాముల వెండి ఆభరణాలు,మొత్తం రూ.93 వేల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని,వారిని రిమాండ్‌కు తరలించారు. ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో విలువైన వస్తువుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100/112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సిఐ ప్రజలకు సూచించారు.

# అల్ఫోర్స్ ఎక్సెల్ క్యాంపస్‌లో ఘనంగా "నయా దౌర్" ఫ్రెషర్స్ పార్టీ



**కొత్తపల్లి, జులై 19 (ప్రజాజ్యోతి )** స్థానిక కొత్తపల్లిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో అల్ఫోర్స్ ఎక్సెల్ (బాలుర రెసిడెన్షియల్ కళాశాల) క్యాంపస్ ఆధ్వర్యంలో "నయా దౌర్" పేరుతో ఫ్రెషర్స్ పార్టీ సాంస్కృతిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి ముందు సరస్వతి మాత విగ్రహానికి పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మాట్లాడిన డాక్టర్ నరేందర్ రెడ్డి, విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కృషి చేయాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో పాఠ్యాంశాలపై పట్టు సాధించడంతో పాటు వివిధ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని, తద్వారా ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు ప్రారంభం నుంచి ప్రతిభ ఆధారిత విద్యను అందిస్తూ విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీర్చిదిద్దుతున్నాయని తెలిపారు. 2025--26 విద్యా సంవత్సరంలో వివిధ పోటీ పరీక్షల ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు అగ్రస్థానంలో నిలవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను నిరంతరం సమీక్షించుకుంటూ అన్ని స్థాయి ల పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే 2025--26 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దోస్తును సద్వినియోగం చేసుకోవాలి. ప్రిన్సిపాల్ .ప్రొఫెసర్.వి .విజయలక్ష్మి.



**గంభీరావుపేట జులై 19 (ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్తు ద్వారా చేరడానికి స్పెషల్ ఫేస్ కల్పించడం జరిగింది .ఈ చివరి అవకాశాన్ని స ద్వి ని యో గం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి .విజయలక్ష్మి ఆదివారం తెలిపారు. శుక్రవారం ప్రిన్సి పాల్ మాట్లాడుతూ , స్పెషల్ ఫేస్ ద్వారా డిగ్రీలో చేరే విద్యార్థులు ఈనెల 20 నుండి 26వ తేదీ వరకు 400 రూపా యలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకుని గంభీరావుపేట డిగ్రీ కళాశాలలో ఆప్షన్ పెట్టుకోవాలన్నారు. ఇంటర్ పాస్ అయిన విద్యార్థు లకు ఈ సంవత్సరం డిగ్రీలో చేరడానికి ఇదే చివరి అవకాశం అని తెలియజేశారు. బీకాం విద్యార్థులు బి ఎఫ్ ఎస్ ఐ గ్రూపును ఎంచుకున్నట్లయితే సులువుగా ఉద్యోగాలు పొంది జీవితంలో స్థిర పడవచ్చు అని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేటలో 9492556586. నెంబరును సంప్రదించాలని కోరారు.

## గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నిమ్మల తిరుపతి గౌడ్ కు నియామక పత్రం అందజేత



గంభీరావుపేట జూలై 19(ప్రజా జ్యోతి) గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నిమ్మల తిరుపతి గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేస్తూ ఆమోదించిన తీర్మాన పత్రాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల జిల్లా డిసిసి అధ్యక్షులు శ్రీ సంగీతం శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ, మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నిమ్మల తిరుపతి గౌడ్‌కు సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. నిమ్మల తిరుపతి గౌడ్ మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం మరియు జిల్లా నాయకత్వం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## నాగుపాముకు చికిత్స



వేములవాడ,జూలై,19:ప్రజాజ్యోతి. వేములవాడపట ్టణంబ ్గవంతనగర్లో ఆదివారంరో జునఇంట్లోకిసొరబడినినాగు పాముకుప్రమాదవశాత్తుదా నికిగాయం కాగా ప్రజలు మాన వత్వంతో దానికి చికిత్స అందించారు. పామును చూ ౯ భయపడిచంపి పడి వేసిసం ఘటన లుచూసా ము కానీ ఈ ఆశ్చర్యకరమైనసంఘటనతో మానవ త్వంఇంకామిగిలిందిఅనిని ౯పించారు .పామునుకోలు కొన్నతరువాతసమీపంలోని అటవీ ప్రాంతంలో వదలి వేశారు.

## న్యాక్ సెంటర్ ఎప్పుడు ఓపెన్ చేస్తడో చెప్పాలే

- 32నెలల్లో ఏం చేసిండని ప్రజలు ఆలోచన చేయాలే
- ఫస్ట్ ఎమ్మెల్యేగా పొన్నం మార్చిలోనే న్యాక్ సెంటర్ తెచ్చిండు
- ఓట్ల కోసం తప్ప అభివృద్ధి కోసం ఆలోచన చేయని ఎమ్మెల్యే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, జూలై 19 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోనే అద్భుతం సృష్టించినట్లుగా గొప్పగా ప్రచారం చేసుకుంటున్న మంథనిలో న్యాక్ సెంటర్‌ను ఎప్పుడు ప్రారంభిస్తారో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ సమాజానికి జవాబు చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. ఆదివారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే పనితనాన్ని చూస్తే జాలి కలుగుతాందని అన్నారు. దుద్దిళ్ల కుటుంబం ఓట్ల కోసం అలవాటు పడిందని, ఓట్ల కోసం తప్ప అభివృద్ధి కోసం ఏనాడు ఆలోచన చేయడం లేదని ఆయన అన్నారు, ఈ విషయాలను సమాజం దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నాలు చేస్తున్నానని ఆయన గుర్తు చేశారు. మంథనికి న్యాక్ సెంటర్ తీసుకువచ్చినా అని ఎదో గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. 32నెలలు గడిచిన తర్వాత ఈ సెంటర్ తీసుకువచ్చినందుకు ఎమ్మెల్యే అవమాన పడాలని అన్నారు. 2004 నుంచి 2009 మధ్యలోనే జీవన్‌రెడ్డి జగిత్యాలకు తీసుకువచ్చారని ఆయన గుర్తు చేశారు. సమాజం మీద యాస ఉంటే అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉంటే ఈ న్యాక్ సెంటర్ ఎప్పుడు తీసుకువచ్చే వారని ఆయన అన్నారు. దుద్దిళ్ల కుటుంబం ఎనిమిదో సారి ఎమ్మెల్యే స్థానంలో ఉన్నారని, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ 25ఏండ్లు ఆయన తండ్రి 15ఏండ్లుగా అధికారంలో ఉంటున్నారని ఆయన తెలిపారు. మొదటి సారి ఎమ్మెల్యేగా, మంత్రిగా అయిన పొన్నం ప్రభాకర్ గత మార్చిలోనే న్యాక్ సెంటర్ తీసుకువచ్చారని, ఆనాడు రూ.20కోట్లు తీసుకువస్తే ఈనాడు రూ.40కోట్లు తీసుకురావాలే కానీ కేవలం రూ.20కోట్లు తెచ్చి గొప్పలు చెప్పుకోవడం, దాన్ని పత్రికలు గొప్పగా రాయడం చాలా బాధాకరమన్నారు. అసలు నూతనం భవనం నిర్మాణం అయిన తర్వాత న్యాక్ సెంటర్ ప్రారంభిస్తారా లేక అద్దె భవనంలో ప్రారంభిస్తారో క్లారిటీ ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 32నెలలు గడిచిపోతుంది. రాష్ట్రంలో అంగన్వాడి సెంటర్లకు కోడిగుడ్డు బంద్ అని పేపర్లలో వచ్చిందని అన్నారు. పెద్దపల్లి కాటారం రోడ్డు పూర్తి చేయడానికి ఐదు ఆరు కోట్లు వచ్చించలేకపోతున్నారని, ప్రజలు సైతం రోడ్డెక్కి ధర్నా చేశారని ఆయన ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే ఇలాంటి పనులు పూర్తి చేయాలే కానీ 32నెలల తర్వాత న్యాక్ సెంటర్ తీసుకువచ్చి ఏదో గొప్ప పని చేశామని చెప్పుకోవడం విడ్డూరమన్నారు. మంత్రిగా 32నెలల్లో ఏం చేసిండని ఆలోచన చేయాలని, ఈ విషయంపై పత్రికలు రివ్యూ చేసి కథనాలు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఆనాడే జీవన్‌రెడ్డి జగిత్యాలలో 2009 ముందు 20కోట్లతో భవనం కట్టిండని, అలాంటి భవనం కట్టాలంటే ఈనాడు 40కోట్లు కావాలని కానీ మంథని ఎమ్మెల్యే తీసుకువచ్చిన 20కోట్లు తక్కువే కదా అని ఆయన అన్నారు. ఎక్కువ సంఖ్యలో ఉన్న ఈ సమాజం నీ కుటుంబానికి అవకాశం ఇస్తే అధికారంలోకి వచ్చినంక ఈ సమాజం గురించి ఏమీ ఆలోచించలేదని, ఈ సమాజానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే 32నెలలు గడిచిపోయిందని, మరో నాలుగు మాసాలు అయితే కాలం గడిచిపోతుందని అన్నారు. 32నెలల తర్వాత న్యాక్ సెంటర్ ఎందుకు తెచ్చినవో సమాజానికి జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పొన్నం ప్రభాకర్ మొదటిసారి ఎమ్మెల్యే ఆయనంక మార్చిలోనే జీఓ తెచ్చిండని, ఫస్ట్ టైం ఎమ్మెల్యే కన్నా వెనకబడి ఉన్నావని ఆయన విమర్శించారు. సొంత నియోజకవర్గం కాకపోయినా పొన్నం ప్రభాకర్ కరీంనగర్ బిడ్డగా నీకన్నా ముందు పని చేస్తున్నాడని, కూలగొట్టుడు, అక్రమ కేసులు పెట్టడం తప్ప అభివృద్ధి మీద దృష్టి లేదన్నారు. అభివృద్ధి పనులకు కాగితాలను చూపించి మోసం చేయద్దని, న్యాక్ సెంటర్‌ను ఎప్పుడు ప్రారంభిస్తరో, ఆలస్యం అయినందకు కారణం చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## దేవాలయం ముందు నిలిపిన కారును ధ్వంసం చేసిన దుండగులు

-నాలుగు టైర్ల గాలి తీసేసి.. ముందు అద్దం పగులగొట్టి పరార్

-బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు.. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



**వీణవంక, జూలై 19 (ప్రజాజ్యోతి)**వీణవంక మండల కేంద్రంలో దేవాలయం ముందు పార్క్ చేసి ఉంచిన కారును గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. వీణవంక మండల కేంద్రానికి చెందిన రామిడి విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు, ఆమెకు చెందిన టీఎస్02 ఎఫ్‌కే 1199 నంబర్ గల కియా కేరెన్స్ కారును జూలై 18 సాయంత్రం కుటుంబ అవసరాల నిమిత్తం ఉపయోగించిన అనంతరం గ్రామంలోని శివాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో పార్క్ చేసి ఇంటికి వెళ్లారు. ఆదివారం ఉదయం సుమారు 7.30 గంటలకు దేవాలయం వద్దకు వెళ్లి చూడగా కారులోని నాలుగు టైర్ల గాలిని పూర్తిగా తీసేయడంతో పాటు కారు ముందు అద్దాన్ని పెద్ద రాయితో కొట్టి పగులగొట్టినట్లు కనిపించింది. రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు బాధితురాలు అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై రామిడి విజయలక్ష్మి వీణవంక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. కారును ధ్వంసం చేసిన వ్యక్తులను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ తిరుపతి పేర్కొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా ప్రారంభమైన లక్ష్ ఫౌండేషన్ హాస్పిటల్

- కేవలం ఓపి ఫీజు 50 రూపాయలు మాత్రమే
- లక్ష్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మొహమ్మద్ ముస్తాక్ అలీ

కరీంనగర్ టౌన్ జూలై 19( ప్రజా జ్యోతి ) నగరంలోని ఆదర్శనగర్, రోడ్ నెం. ఒకటి , శివాలయం ఎదురుగా నూతనంగా నిర్మించిన లక్ష్ ఫౌండేషన్ హాస్పిటల్ నేడు ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ విద్యావేత్త, న్యాయవాది, లక్ష్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా. మొహమ్మద్ ముస్తాక్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ ఆసుపత్రి "మానవ సేవే మా ధ్యేయం" అనే మహోన్నత లక్ష్యంతో ప్రజలకు అంకితం చేయబడింది.నేటి కాలంలో వైద్య చికిత్సలు సాధారణ ప్రజలకు అందని ద్రాక్షగా మారుతున్న నేపథ్యంలో, ప్రతి కుటుంబానికి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఆసుపత్రిని ప్రారంభించారు. సామాజిక సేవకు అంకితమైన ఈ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ (ఓ పి ) ఫీజును కేవలం ?50 మాత్రమేగా నిర్ణయించడం విశేషం.ఆసుపత్రిలో ప్రతిరోజూ ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జనరల్ ఫిజీషియన్ సేవలు అందుబాటులో ఉంటాయి. అదేవిధంగా ప్రతిరోజూ సాయంత్రం 5.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు ఒక్కో స్పెషలిస్ట్ వైద్యుడు ప్రజలకు సేవలు అందించనున్నారు. భవిష్యత్తులో మరిన్ని వైద్య విభాగాలను ప్రారంభించి అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా డా. మొహమ్మద్ ముస్తాక్ అలీ మాట్లాడుతూ, ఈ ఆసుపత్రి



వ్యాపార దృక్పథంతో కాకుండా పూర్తిగా సేవా భావంతో ప్రారంభించబడిందన్నారు. "మనిషి జీవితంలో సంపాదించిన సంపద కంటే సమాజానికి చేసిన సేవే గొప్పది. పేదవారికి, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం మా బాధ్యతగా భావిస్తున్నాం. ఒక్కరూ డబ్బులేక చికిత్సకు దూరం కాకూడదనే సంకల్పంతో ఈ ఆసుపత్రిని ప్రారంభించాం" అని ఆయన పేర్కొన్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్, కార్పొరేటర్ జమ్ము, కో-కార్పొరేటర్ ఇక్రామ్, కార్పొరేటర్ నవీన్, ముఫ్తీ సాదిక్ సాహెబ్, మొహమ్మద్ అలీ, అక్రమ్ అలీ, ఫజల్ ఉద్దీన్ బషీర్, ఫైసల్, జమాత్-ఎ-ఇస్లామీ హింద్ (జీ×ం) అధ్యక్షుడు సోహైల్, అజ్వర్ దబీర్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బా సామి సాహెబ్తో పాటు పలువురు ప్రముఖులు, వైద్యులు, విద్యావేత్తలు, సామాజిక సేవకులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు మరియు ప్రజలు పాల్గొని తమ శుభాకాంక్షలు తెలిపారు.

# సూపర్ ఎల్‌నినోను మిషన్ మోడ్‌లో ఎదుర్కొందాం:

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
-రైతులకు ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలపై విస్తృత అవగాహన కల్పించాలి -
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశంలో పిలుపు



పెద్దపల్లి ప్రతినిధి, జూలై 19 (ప్రజాజ్యోతి): ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపనున్న సూపర్ ఎల్‌నినో పరిస్థితులను సమిష్టిగా ఎదుర్కొని రైతులు, ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం మిషన్ మోడ్‌లో పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. వార్డు సభ్యుడి నుంచి ఎంపీ వరకు, పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ వరకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్‌లో సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, చింతకుంట విజయరమణారావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ మహేష్ దత్ ఎక్కా, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో పాటు ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు తక్కువగా ఉన్నందున రైతులు ఎక్కువ నీటి అవసరమయ్యే వరి వంటి పంటలకు దూరంగా ఉండాలని సూచించారు. పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు, కందులు, నువ్వులు, వేరుశనగ, ఆయిల్‌పామ్, ఉద్యాన పంటలను సాగు చేయాలని కోరారు. గ్రామసభలు, రైతు వేదికల ద్వారా ప్రతి రైతుకు భూగర్భ జలాలు, నీటి నిల్వలు, వర్షాభావ పరిస్థితులపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ సూపర్ ఎల్‌నినో రాష్ట్రం ముందున్న అతిపెద్ద సవాల్ అని, రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి జిల్లాలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వర్షపు నీటి ప్రతి చుక్కను ఒడిసిపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ఉద్యమంలా చేపట్టాలని, ప్రతి ఇంటిలో రైన్‌వాటర్ హార్వెస్టింగ్ తప్పనిసరి చేయాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చాలని అన్నారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కరోనా సమయంలో చూపిన సమిష్టి స్ఫూర్తితోనే సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలని సూచించారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామసభలు, రైతు వేదికల ద్వారా రైతులను చైతన్యపరచాలని, కందుల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ వరికి బదులుగా కందులు, నువ్వులు, జొన్నలు, పప్పుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేస్తే రైతులకు ఆర్థికంగా ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, గంగుల కమలాకర్, కల్వకుంట్ల సంజయ్ కుమార్‌తో పాటు మేయర్లు, కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా పోచమ్మ తల్లి బోనాల జాతర

స్వయంగా బోనమెత్తిన యాదగిరి సునీల్ రావు



కరీంనగర్ కార్పొరేషన్, జూలై 19(ప్రజా జ్యోతి ):- ఆషాడమాసాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలోని భగత్ నగర్, శ్రీ వెంకటేశ్వర కాలనీలో 'పోచమ్మ తల్లి బోనాల జాతర' అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. శ్రీ వెంకటేశ్వర కాలనీ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ భక్తిపూర్వక కార్యక్రమానికి , కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు స్వయంగా నెత్తిన బోనమెత్తి, పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలతో కలిసి భక్తిశ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు.ఊరేగింపు అనంతరం పోచమ్మ తల్లి దేవాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ-వేణు,శ్రీ వెంకటేశ్వర కాలనీ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గాజె నాగులు, ప్రతినిధులు చెప్యాల రాంరెడ్డి, తడిసిన బాల్ రెడ్డి, ముస్కుల విద్యాసాగర్ రెడ్డి, తిప్పారపు శ్రీనివాస్‌లతో పాటు కాలనీ వాసులు, మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బొంపల్లిలో ఉచిత మధుమేహ నిర్ధారణ శిబిరం




పెద్దపల్లి ప్రతినిధి, జూలై 19 ప్రజా జ్యోతి: లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి రంగనాయక, డిస్ట్రిక్ట్ 320జీ ఆధ్వర్యంలో ఆదివారం పెద్దపల్లి మండలంలోని బొంపల్లి గ్రామంలో ఉచిత మధుమేహ నిర్ధారణ, అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఉదయం 6.30 గంటల నుంచి 8 గంటల వరకు జరిగిన ఈ శిబిరంలో సుమారు 83 మందికి మధుమేహ వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించారు.ఈ సందర్భంగా మధుమేహ వ్యాధిని ముందుగానే గుర్తించడం, సమతుల ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, వైద్యుల సూచనల మేరకు చికిత్స పొందడం ద్వారా వ్యాధిని నియంత్రణలో ఉంచవచ్చని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి రంగనాయక అధ్యక్షుడు లయన్ లింగాల తిరుపతిరెడ్డి, కార్యదర్శి లయన్ తాళ్ల మురళీకృష్ణ, రూరల్ సర్వీసెస్ ప్రోగ్రామ్ డీసీ లయన్ కొమ్ము కరుణాకర్, లయన్ నల్ల మధుకర్ రెడ్డి, లయన్ వీరబోయిన శ్రీకాంత్, లయన్ గుర్రాల వీరేశం, లయన్ గడ్డం సతీష్, లయన్ గుర్రాల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన లయన్స్ క్లబ్ సభ్యులందరికీ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘ భవనానికి నిధులు కేటాయించాలి

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు వినతి



**బుగ్గారం జులై19(ప్రజాజ్యోతి):** బుగ్గారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ మండల ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ మండలంలో ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు శాశ్వత సంఘ భవనం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్యవైశ్యుల చిరకాల కోరిక అయిన సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. వినతిపై స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సంఘ భవనం అవసరాన్ని గుర్తించి, నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చెట్ల పవన్, ప్రధాన కార్యదర్శి పైడి సత్యనారాయణ, కోశాధికారి కొత్తపల్లి గంగాధర్, మల్యాల శంకర్, చెట్ల మహేష్, ఎలగందుల శ్రీకాంత్, పైడి మారుతి, చెట్ల రమేష్, చెట్ల రాజేందర్, సంఘ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సర్ ఎన్యుమరేషన్ పూర్తి చేసిన పలు గ్రామాలు సందర్శించిన వడ్డేపల్లి శ్రీనివాస్



**(కోరుట్ల రూరల్ ,ప్రజా జ్యోతి, జులై 19)** సర్ ఎన్యుమరేషన్, డిజిటలైజేషన్ 100% పూర్తయిన పలు గ్రామాలను సందర్శించిన భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి , దిశా కమిటీ మెంబర్ వడ్డేపల్లి శ్రీనివాస్ కోరుట్ల మండలం లోని జోగినపల్లి ధర్మారం సర్పంచ్ తిమ్మయ్యపల్లి ఐలాపూర్ గ్రామాలను సందర్శించారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బిఎల్ఓ లను సర్పరాజు పల్లి ఆదరి రాధ ను శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తికాని మిగతా గ్రామాలు కూడా 20 తారీకు లోపు పూర్తి చేయాలని కోరారు పూర్తి చేసిన వారినికూడా సత్క రిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మోర్చా అధ్యక్షులు బద్దం తిరుపతిరెడ్డి, కోరుట్ల మండల అధ్యక్షులు పంచరి విజయకుమార్, మండల ఇంచార్జ్ బొలిశెట్టి రాజేందర్, సీనియర్ నాయకులు అంబల్ల సుదర్శన్, బీజేవైఎం మండల అధ్యక్షులు వెంకటరెడ్డి , సర్పరాజు పల్లి సర్పంచ్ నత్తి రాజ్ కుమార్ ,రాజు, నాయకులు మల్లేష్ ,యాదవ్ ,విజయ్ ,రిషి, నర్సింలు, మహేష్, రాజేశం, శ్రీనివాస్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో న్యాక్ స్కిల్ డెవలెప్ మెంట్ సెంటర్

-భవన నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు

- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డికి కృతజ్ఞతలు: మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, జూలై 19 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి జిల్లా మంథనిలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ) స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ కేంద్ర భవన నిర్మాణానికి రూ. 20 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు రవాణా, రోడ్లు, భవనాల (టీఆర్‌డబీ) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నిర్మాణ రంగానికి అవసరమైన అత్యుత్తమ మానవ వనరుల్ని తీర్చిదిద్దడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుంది. నిర్మాణ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను యువత అందిపుచ్చుకునేలా అంతర్జాతీయ స్థాయి నైపుణ్య శిక్షణ ఇక్కడ లభించనుంది. స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోర్సుల ద్వారా శిక్షణార్థులకు స్వయం ఉపాధితో పాటు ప్రముఖ దేశీయ, అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక న్యాక్ సెంటర్ ను మంథనికి కేటాయించడంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నిర్మాణ రంగంలో ఉత్తర తెలంగాణ యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణను అందించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను కల్పించేలా ఈ కేంద్రం వారధిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అవినీతిని ప్రశ్నించినందుకే పార్టీలో నుండి బయటకు పంపించారు

- ప్రజా సమస్యలపై అవగాహన లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- డాక్టర్ రఘు చేరికతో టీఆర్ఎస్ కు మరింత బలం చేకూరింది
- కోరుట్ల పాంచజన్య సంకల్ప సభలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత



**కోరుట్ల జులై 19 ప్రజాజ్యోతి** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అవినీతి, అన్యాయాలను ప్రశ్నించినందుకే తనకు పార్టీలో నుండి బయటకు పంపించారని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం కోరుట్ల పట్టణంలోని కావేరీ గార్డెన్ లో నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ రఘు చేరిక సందర్భంగా నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభలో కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ రఘు, మెట్ పెల్లి బిజెపి సీనియర్ నాయకులు చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్ మీనా దంపతులు, కోరుట్ల పట్టణానికి చెందిన సామాజిక వేత్త ఎండి అజార్ లు తమ అనుచరులతో తెలంగాణ రక్షణ సమితిలో చేరగా, పార్టీ చీఫ్ కవిత వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ప్రజా సంక్షేమం గాలికి వదిలేసి, రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో తామే ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ, ప్రజా సమస్యలపై గళమెత్తుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నో పార్టీలు ఉన్నాయని, ప్రజా సమస్యలపై ఆయా పార్టీలు స్పందిస్తే టీఆర్ఎస్ పార్టీ ఉద్భవించేది కాదని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అవినీతి, అన్యాయాలను ప్రశ్నించినందుకే తనకు పార్టీలో నుండి బయటకు పంపించారని తెలిపారు. తాను బీసీల పక్షాన నిలబడి, ప్రజా ఉద్యమాలు చేపట్టడాన్ని ఓర్వలేని కొందరు గుంట నక్కలు తనపై కుట్రలు చేసి, పార్టీలో నుండి బయటకు పంపించారని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడానికి మేధావులతో చర్చించి, తెలంగాణ రక్షణ సేనను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధర్మంపై పోరాటం చేయడానికి పాంచజన్యం అనే పథకంతో ప్రజల ముందుకు వచ్చానని తెలిపారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ప్రజా సంక్షేమం గాలికి వదిలేసి, రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమస్యలపై అవగాహన లేదని విమర్శించారు. సూపర్ ఎల్ నినో ప్రభావంతో కలిగే వర్షాభావ పరిస్థితులలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యల పట్ల తాము ఆర్నెల్ల ముందుగానే ప్రభుత్వాన్ని ముందే హెచ్చరించామని, అయినా రేవంత్ రెడ్డి సర్కార్ అదేమి పట్టించుకోలేదన్నారు ఉత్తర తెలంగాణ మొత్తం గోదావరి నదీ జలాల పైనే ఆధారపడి ఉంటుందని, ఈ ప్రాంతంలోని 57 రిజర్వాయర్లు ఉన్నాయని, వాటిలో 418 టీఎంసీల నీరు నిల్వ సామర్థ్యం ఉండగా, వాటిలో కేవలం 93 టీఎంసీల నీరు మాత్రమే ఉన్నాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో వేలాది ఎకరాలు ఎండిపోతున్నాయని అన్నారు స్థానిక మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎన్నికలకు ముందు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని, లేదంటే తాను ఉరి వేసుకుని చనిపోతానని చెప్పి, ఓట్లు దండుకుని గెలిచిన తర్వాత షుగర్ ఫ్యాక్టరీ ఊసెత్తలేదని ఆరోపించారు. నియోజకవర్గంలో వేలాది మంది గల్ఫ్ కార్మికులు ఉన్నారని, ఇక్కడ పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగ సమస్యతో వేలాది మంది గల్ఫ్ బాట పట్టారని అన్నారు. కవితమ్మ ఎంపీగా ఉన్న సమయంలో ఎంతో మంది గల్ఫ్ కార్మికులు స్వదేశానికి తిరిగి రావడానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ముఖ్యంగా బీడీ కార్మికుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, కవితమ్మ ఆధ్వర్యంలో బీడీ కార్మికుల కోసం ఆసుపత్రి ఏర్పాటు, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత 33 శాతం మహిళా రిజర్వేషన్ల కోసం మద్దతుగా నిలిచి, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ, మహిళా సాధికారతకు పాటుపడుతున్నారని కొనియాడారు. కోరుట్ల నియోజకవర్గ ప్రజల సమస్యలు తీరాలంటే తెలంగాణ రక్షణ సేన పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. పాంచజన్య సంకల్ప సభకు వేలాదిగా తరలి వచ్చిన నియోజకవర్గ ప్రజలు. పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు